THE ANDHRA PATRIKA-MADRAS

ఆంధ్రగ్రంథమాల పుస్తకములు
శ్రీ భగవద్గీత—కా॥ బాలేశ్వరరావుగారు 4—0—0
ఆంధ్ర వాఙ్మయ చరిత్ర—కా॥ బాలేశ్వరరావుగారు 2—0—0
పండితకావ్య చరిత్ర—పా॥ సోమనాథుడు 5—0—0
భగవద్గీత (సంస్కృతము)—శ్రీ రామారావుగారి వ్యాఖ్యా
సముతో 1-వ సంపుటము మాత్రమే ఉన్నది సంపుటము 1 కి 1—8—0
అలియరామ భూపాలుడు—టి శివశంకరంగారు 1—0—0
(భీష్ముడు నాటకము)—పా॥ పిచ్చిరెడ్డిగారు (Old copy) 1—0—0

ఆంధ్రపత్రిక

3/8/84

కృష్ణవల విజయము 0—8—0
విశుద్ధ భారతము—నుం॥ వెంకటకర్మగారు 0—8—0
హాలికోదారము—(ప్ర) శేషాద్రి శర్మగారు 0—4—0
మానవ స్వత్వములు—థామస్ పెయిన్ 0—4—0
మహాభారతము—(ఉద్యోగపర్వం) 1—0—0
ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము
(రైల్వే పార్శలుగా వంపవలసినవో దగ్గర రైల్వేస్టేషను తెలుపవలయును)
మానేజరు, ఆంధ్ర గ్రంథమాల
7, తంబుచెట్టి వీధి — జి టి సుదరాము

Regd. No M, 1118 సంపుటం 39 సంచిక 21 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO మంగళవారం 22-4-1952 వెల 1 అణా హాలి 0-1 2

మురార్జీ అధ్వర్యాన బొంబైలో కాంగ్రెస్ మంత్రివర్గ పదవీస్వీకారం

మధ్య ఆఫ్రికా ఫెడరేషన్

లండన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు

లండన్, ఏప్రిల్ 20 ఉత్తరదక్షిణ రొడీషియాలను న్యాసాలాండ్‌ను కలిపి ఫెడరేషన్‌గా ఏర్పాటు చేయడానికి మార్గాలు ఆలోచించేనిమిత్తం లండన్‌లో బుధవారంనాడు బ్రిటిష్ ప్రభుత్వం అధ్వర్యాన ఒక సమావేశం ప్రారంభించబోతున్నది ఈ సమావేశం మూడు వారాలపాటు జరుగుతుంది పై చెప్పిన మూడు దేశాలలో ఒక్క దక్షిణ రొడీషియా మాత్రం 1923 నుంచి స్వయం పరిపాలనాధికారం అనుభవిస్తున్నది తక్కిన రెండుదేశాలూ బ్రిటిష్ ప్రాంతాలుగా వుంటున్నవి ఈ వివిధదేశాల తరఫున సమావేశానికి కొంతమంది అధికార ప్రతినిధులూ, కొంతమంది అనధికార ప్రతినిధులూ కూడా హాజరవుతున్నారు దక్షిణ రొడీషియా ప్రతినిధివర్గానికి ఆదేశం ప్రధానమంత్రి అయిన సర్ గాడ్‌ఫ్రే హువాయత్వం వహిస్తారు. ఆయనతోపాటు ఇద్దరు ఆఫ్రికన్లనుకూడా తీసుకొని వస్తాడు. అయితే ఈ ఆఫ్రికన్లు ఇద్దరు దక్షిణ రొడీషియాలోని ఆఫ్రికన్ ప్రజలకు నిజమైన ప్రతినిధులు కారని, అక్కడి ప్రజాసంఘాలు అనేకంఅప్పుడే జోస్యాలు పంపాయి. న్యాసాలాండ్ ఉత్తర రొడీషియాలలోని ఆఫ్రికన్ ప్రజలు సమావేశానికి ప్రత్యేకంగా కొంతమంది అనధికార ప్రతినిధులను పంపడానికి నిశ్చయించుకున్నాయి.

బ్రిటిష్ ప్రభుత్వం, ఆఫ్రికన్ల అంగీకారంలేకుండా ఈ పథకాన్ని అమలు జరపబట్టి ఖర్చు కొద్దిన్ని స్వతంత్ర ఫెడరేషన్ యూనియన్ అంతర్జాతీయ కామన్వెల్త్ ఫెడరేషన్ క్రిందటి నెలలో హెచ్చరిక చేసింది

ఉత్తర రొడీషియాలో ఈ పథకానికి ప్రతికూలంగా ఆఫ్రికన్లు ఇదివరకే తీవ్రమైన ఆందోళన ప్రారంభించారు ఉద్రేకాలు బలపరిచి పరిస్థితులు కుదటబడేవరకు ఆఫ్రికన్ కార్మికులు తమ భార్యలను ఎల్లలను స్వగ్రామాలకు పంపించివేయాలని నిశ్చయించుకున్నారు. దేశం అంతటా సమ్మెలు జరపడానికి కార్మికులు సమాయత్తం అవుతున్నారు బ్రిటిష్ వారు పత్రిక అయిన న్యూస్‌క్రానిక్‌లు అండ్ పేపర్‌గూడా ఈ ఫెడరేషన్ ప్రతిపాదనను విమర్శించింది ఫెడరేషన్‌ను ఏర్పాటుచేసినట్లయితే న్యాసాలాండ్ ఉత్తర రొడీషియాలలోకి గూడా శ్వేతజాతీయుల ప్రాబల్యం వ్యాపించగలదని ఆ దేశాలలోని ఆఫ్రికనులు భయపడుతున్నారనీ, వీరిభయం నిరాధారమైనదికాదనీ ఆ పత్రిక వ్రాసింది దక్షిణ రొడీషియా ఉత్తర రొడీషియాలలోకి శ్వేతజాతీయుల ప్రాబల్యం వ్యాపించగలదని ఆ దేశాలలోని ఆఫ్రికనులు భయపడుతున్నారనీ, వీరిభయం నిరాధారమైనదికాదనీ ఆ పత్రిక వ్రాసింది

'బ్రిటన్‌లో కార్మికపక్షం తిరిగి అధికారంలోనికి రావచ్చు'

లండన్ ఏప్రిల్ 21 "బ్రిటిష్ కార్మికపక్షం ఆకస్మికంగా తిరిగి అధికారంలోనికి రాగలదు" అని విశ్వసిస్తున్నట్లు లేబర్ పార్టీనాయకుడు జాన్ స్ట్రాచీ గతరాత్రి చెప్పారు కార్మికపక్షం ఏర్పరిచే మరుసటి ప్రభుత్వం ఎదుర్కొనే సమస్యలే తనకు ఆందోళనకరంగా ఉన్నవనికూడా ఆయన చెప్పారు.

అట్లీ ప్రభుత్వంలో మొదట ఆహారశాఖను తరువాతి యుద్ధశాఖను నిర్వహించిన స్ట్రాచీ ఫ్లీంటిపైర్‌లో జరిగిన కార్మికపక్ష సమావేశంలో ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు—

"మరుసటి కార్మికపక్ష ప్రభుత్వం ఎదుర్కొనే ప్రధానమైన సమస్య పునరాయుధ ధారణ కార్యక్రమం కాదు, అంతర్జాతీయ రంగంలో రష్యా, చైనాలతో ఉన్న విభేదాలను పరిష్కరించుకుని ఆ ఉభయ దేశాలతోను ఒడంబడికలు జరుపుకోవడమే ప్రధాన సమస్య పునరాయుధ ధారణ విషయంలో సుదృఢమైన విధానం అనుసరించిన కారణంచేత ఆ ఉభయ దేశాలతో కొంతవరకు సామరస్యం కుదుర్చుకోవడం సాధ్యం కాగలదు"

మేలో పశ్చిమజర్మనీపైమూడు అగ్రరాజ్యాల ఆక్రమణ సమాప్తి

ఒడంబడికలపై సంతకాలకు ప్రయత్నాలు

బోన్, ఏప్రిల్ 20 పశ్చిమజర్మనీ ఆక్రమణ అంతం చేసే ఒడంబడికలకు సంబంధించిన రాయబారాలు ముగిసే పక్షంలో వాటిపై మే 17 వ తేదీని బోన్‌లో సంతకం చేయడానికి బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ విదేశాంగమంత్రులు ప్రయత్నిస్తున్నట్లు ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు ఈరోజున చెబుతున్నారు పశ్చిమజర్మనీ తరఫున అధ్యక్షుడు కాన్రాడ్ అడినోవర్ వాటిపై సంతకం చేయనున్నారు

అదే రోజున ఆ మూడు పశ్చిమ అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు ఇక్కడినుండి హేగ్‌కు విమానంలో వెళ్లుతారని అక్కడ యూరపియన్ సైన్యాల నిర్మాణసంధిపై జరు సభ్యదేశాలు సంతకం చేస్తారని తెలుస్తున్నది.

అఖిల జర్మనీ ఎన్నికలు రాబర్టు షూమన్ ప్రకటన

బాన్ బిల్లి (ఫ్రాన్స్), ఏప్రిల్ 20 అఖిల జర్మన్ ఎన్నికలు నిజంగా స్వతంత్ర వాతావరణంలో జరగడానికి రష్యా అంగీకరించి పనయితే జర్మనీ సమైక్యత విషయంలో పోటియెట్ యూనియన్ చేసిన కొత్తప్రతిపాదనలపై చర్చించడానికి ఫ్రాన్స్ సంసిద్ధంగా ఉన్నది ఫ్రెంచి విదేశాంగమంత్రి రాబర్టు షూమన్ నేడిక్కడ పైవిధంగా ప్రకటించారు

ఆయన ఇంకా ఇలా చెప్పారు "పోటియెట్ ప్రతిపాదనలు పరిగణింపదగినవి కావని మేము తలంచడంలేదు జర్మనీలో అంతటా స్వతంత్ర విధానాలతో ఎన్నికలు జరగడానికి రష్యా అంగీకరిస్తే మేము వాటిపై చర్చించగలము

అట్టి ఎన్నికలు జరగడానికి అందరు అంగీకరించవలసి ఉన్నది అయితే జర్మనీలో ఏర్పడబోయే ప్రభుత్వ స్వరూపం ఎట్టిదో ముందే తెలుసుకోవలసిన అవసరం కూడా ఉన్నది

జర్మనీ సమస్య పరిష్కారంపై రష్యాతో ఒడంబడిక పరిణమిస్తుంది సేనా సమాఖ్యభావం అయితే జర్మన్ పాయుధబలాల పునరుద్ధరణ విషయమై రష్యా చేసిన ప్రతిపాదనను మాత్రం మేము అంగీకరించలేము

బస్సుమీద దాడి చేసిన ఏనుగ

కోయంబత్తూరు ఏప్రిల్ 20 చెరువుంచేరి అనేచోట ఒక పర్యటక బస్సుకు చెందిన కొమ్ము పెనుగ ఒకటి ఆ దారిన పోతున్న బస్సుమీదనూ కారుమీదనూ దాడిచేసినట్లు వార్త వచ్చింది కారూ బస్సూ రెండూ చెడిపోయాయనీ అందులోనూ కారులో ఉన్న ప్రయాణికులు గాయాలు తగిలి దూరం విసిరివేయబడ్డారనీ తెలుస్తున్నది. కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులకు కొద్దిగా గాయాలు తగిలినవి బస్సుప్రయాణీకులు మాత్రం గాయాలు తగలకుండానే తప్పించుకున్నారు.

మొత్తం 9 మందిలో 3 గురు కొత్తవారికి సభ్యత్వం

మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు హిరేకు స్థానం: అహమ్మదాబాద్ ఉపఎన్నికలో దేశాయి పోటీ

బొంబాయి, ఏప్రిల్ 21 మురార్జీ దేశాయ్‌గారి అధ్వర్యాన 9 మంది సభ్యులతో బొంబాయి రాష్ట్రంలో కొత్త కాంగ్రెసు మంత్రివర్గం నేడు ఏర్పడ్డది నేటి ఉదయం 10 గం, 15 నిముషాలకు గవర్నరు మహారాజసింగ్ సమక్షంలో మంత్రులంతా పదవీస్వీకారప్రమాణం చేశారు మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు బి ఎస్. హిరేగారు కూడా మంత్రివర్గంలో ఉన్నారు

ముఖ్యమంత్రి మొరార్జీ హిందీలో ప్రమాణం చేశారు

వివిధ మంత్రులకు శాఖలు ఈ విధంగా విభజించబడినవి:

(1) మురార్జీ దేశాయ్—ముఖ్యమంత్రి హోం పొలిటికల్ సర్వీస్,
(2) బి ఎస్ హిరే—రెవెన్యూ, వ్యవసాయం, అడవులు,
(3) దినకరరావ్ దేశాయ్—విద్య, న్యాయశాఖ,
(4) డాక్టర్ జీవరాజ్ మెహతా—ఆర్థికశాఖ, మద్యనిషేధం, పరిశ్రమలు;
(5) ఎం పి పాటిల్—స్థానిక సంస్థలు, సహకారోద్యమం,
(6) ఎం డి వాయిక్ నింబకర్—సివిల్ సర్వీస్,
(7) ఈ డి తివరీ—తిన్నజాతులు, పునరావాసం, మత్స్యపరిశ్రమ,
(8) శ్రీ బి. పవార్—సివిల్ సప్లయి, శాంతి,
(9) లాల్ సింగ్—కార్మికశాఖ, ఆరోగ్యశాఖ

ఈ మంత్రివర్గం వ్యక్తుల సామర్థ్యాన్నీ, విజయాలనీ పట్టి ఏర్పాటు చేయబడ్డదని మొరార్జీ ఢిల్లీ పంపిన సందేశం నుంచి విన్న రాత్రి తిరిగి వచ్చిన వప్పుడు తెలియజేశారు

ఖేర్ మంత్రివర్గంలో 13 మంది ఉండేవారు

ఈ మంత్రివర్గంలో హిరే, తాపసే, వాయిక్ నింబకర్, పవార్‌లు మహారాష్ట్రులు. మొరార్జీ, దినకరరావ్, మెహతాలు గుజరాతీలు ఎం పి పాటిల్, కర్ణాటకుడు శాంతిలాల్ షా బొంబాయి ప్రతినిధి హిరే, పవార్, శాంతిలాల్ షాలు మినహా మిగిలిన వారంతా పాత మంత్రివర్గంలో ఉన్నవారే.

ఎసెంబ్లీకి మురార్జీ పోటీ

అహమదాబాద్, ఏప్రిల్ 21: అహమదాబాద్ నగరంనుంచి బొంబాయి శాసనసభకు జరిగే ఎలెక్షన్‌లో మాజీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి మురార్జీదేశాయ్ పోటీ చేస్తున్నారు తీయవతరఫున నేడు నామినేషన్ పత్రాలు చేయబడ్డది 26 వ స్క్రూటినీ జరుగుతుంది

సోషలిస్టులు మురార్జీదేశాయితో పోటీ చేయరు

అహమ్మదాబాదు ఏప్రిల్ 20: నియోజకవర్గము నుండి బొంబాయి ఎసెంబ్లీకి జరిగే బైఎలెక్షనులో ముఖ్యమంత్రిగా నియమితుడైన శ్రీ మురార్జీ దేశాయికి పోటీగా సోషలిస్టులు అభ్యర్థిని నిలుపబెట్టరని సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అశోక్ మెహతాగారు నేడు ఇక్కడ ప్రకటించారు

ఈ ఉపఎన్నికలో సోషలిస్టు అభ్యర్థిని నిలుపబెట్టే అవకాశాన్ని పరిశీలించడానికి మెహతాగారు నేడు ఇక్కడికి వచ్చారు "వ్యవధి చాలా తక్కువగా వుండడం వల్లను, స్థానిక సోషలిస్టు పార్టీకి సంఘటితం కాకపోవడంవల్లను ఈ బైఎలెక్షన్లో మేము పోటీ చేయలేదు" అని శ్రీ అశోక్ మెహతా అన్నారు

క్రిప్స్ అపస్మారక స్థితి

జూరిచ్, ఏప్రిల్ 21: బ్రిటిష్ మాజీ ఆర్థికమంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ దేహస్థితి అంతకంతకూ విషమిస్తున్నదనీ, ఆయన అంతకంతకూ కుంగిపోతున్నాడనీ ఆయన వైద్యులు డాక్టర్లు నేడు చెప్పుకొచ్చారు

క్రిప్స్ ఈరోజు పూర్తిగా స్మృతి తప్పి పడిఉన్నారు.



గుంటూరుజిల్లా పల్నాడుతాలూకాలో కూడా ప్రజలకు తిండిగింజలు, పశువులకు మేత కరువైంది మల్లాపల్లి గ్రామంలో మేత నీరూ లేక డొక్కలు ఎండుకుపోయిన ఆవు

పార్లమెంటు ప్రజాసభకు ఉప ఎన్నిక

అలహాబాదునుంచి పోటీ లేకుండా శ్రీ టాండన్ ఎన్నిక?

అలహాబాదు, ఏప్రిల్ 21: కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ్‌దాస్ టాండన్ అలహాబాదుజిల్లా పెస్కు పార్లమెంటరీ నియోజకవర్గం నుండి పోటీలేకుండా పార్లమెంటు ప్రజాసభకు ఎన్నిక అవుతారు

ఈ స్థానం నుండి పార్లమెంటుకు జరిగే ఉప ఎన్నికలో పోటీ చేయడానికి శ్రీ టాండన్ కాంగ్రెసు మరొకరు మాత్రమే నామినేషన్ పత్రాలు వేశారు ఆ రెండవ నామినేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసరు అయిన అలహాబాదుజిల్లా మాజిస్ట్రేట్ ఈరోజున తిరస్కరించారు మొదట ఈ స్థానంనుండి ఎన్నికైన శ్రీ శ్రీ ప్రకాశ్ మదరాసు గవర్నరుగా నియమింపబడిన కారణంచేత యీస్థానానికి ఖాళీ ఏర్పడినది

ప్రతినెలా జీతంనుంచి రు 50 లు

రాయలసీమప్రజల సహాయానికి గ్రామోద్ధరణ మంత్రి వాగ్దానం

మద్రాసు, ఏప్రిల్ 21 "రాయలసీమప్రజ క్షామంతో బాధపడుతున్నందుకు ఆ క్షామనివారణకు నెలకు నా జీతం నుంచి యాభైరూపాయలు చొప్పున ఇవ్వదలిచాను రాయలసీమ ప్రజ క్షామంతో బాధపడుతూండగా మమ్మల్ని నిండులుతరమ్మని మిత్రులు బలవంత పెట్టవద్దని ప్రార్థిస్తున్నాను" అని గ్రామోద్ధరణమంత్రి శ్రీబులుసు పట్టాభిరామారావుగారు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియచేశారు పట్టాభి రామారావుగారు స్వంతియిల్లు, స్వంత కారు మాత్రం వాడుకుంటున్నారని ఆంధ్రపత్రికా పాఠకులకు విదితమే

కత్తె వెంకటస్వామి నాయుడుగారు

గౌ॥ కత్తె వెంకటస్వామి నాయుడుగారు తిరుపతి తిరుమల దేవస్థానం కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు

అదే గ్రామంలో తిండిలేక వ్యాధిగ్రస్తులారై ఘడియలు లెక్కపెట్టుకుంటూ కూర్చున్న తుమ్మల గోపమ్మ

అఖిలభారత వైద్య సంస్థ స్థాపన సన్నాహం

ప్రత్యేక నిపుణుల సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 ఢిల్లీలో అఖిలభారత వైద్య సంస్థ స్థాపన, నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాలపై సలహా ఇచ్చే భారతప్రభుత్వం ఆరుగురు సభ్యులతో ఒక నిపుణుల సంఘాన్ని నియమించింది దీనికి మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా॥ ఎ లక్ష్మణస్వామి మొదలియార్‌గారు అధ్యక్షుడు

'ఇండియా, జపాన్‌ల పోటీవల్ల బ్రిటిష్ వస్త్రవ్యాపారానికి దెబ్బ'

లేబర్ పార్టీసభలో మాజీ ఆర్థికమంత్రి వివరణ

లండన్, ఏప్రిల్ 20: ఇండియా, జపాన్, జర్మనీల వస్త్రపరిశ్రమలు అభివృద్ధి చెందటం, వ్యాపారపుల్టు ఉన్న దేశాలు దిగుమతులు తగ్గించుకొనటం, ముడిపదార్థాల ధరలు నిలకడగా లేకపోవటం అనేవి బ్రిటిష్ వస్త్రవ్యాపారం దెబ్బతినటానికి ప్రధాన కారణాలని బ్రిటిష్ మాజీ ఆర్థికమంత్రి హ్యూగేట్ స్కాట్ నేడు ఓల్డాంలో స్థానిక లేబర్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ పల్లడించారు

"వ్యాపారపు మిగులు ఉంటే దేశాలు తమ ఖర్చులను పెంచుకుని, తద్వారా యూరప్ దేశాలనుంచి దిగుమతులు చేసుకుంటూ, యూరప్‌లో ఆర్థిక సంక్షోభం రాకుండా చూడాలి వెనకటి ఎగుమతుల పద్ధతి ఇప్పుడు గిరాకీ లేకపోతే, ఇంజనీరింగ్ సంబంధమయిన పరికరాలను ఎగుమతి చేయటానికి బ్రిటన్ ప్రయత్నించాలి ఆ పద్ధతులకు కావలసినంత గిరాకీ ఉన్నది"

ఈమధ్య జరిగిన కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశం స్టర్లింగ్ ప్రాంతపు డాలర్ నిలవల విషయమై సమగ్రమయిన ఏర్పాటు చేయకుండా, ఏ దేశానికి ఆ దేశం తన ఏర్పాట్లను చేసుకోవలసిందని నిర్దేశించింది అందువల్ల అది విఫలమయిందనే చెప్పవలసి ఉంటుంది కాబట్టి మరొక కామన్వెల్త్ ఆర్థికమంత్రుల సమావేశం జరగటం అవసరం" అని ఆయన వివరించారు.

'నేపాల్‌లో భారతీయ సేనలు ఉండవీల్లేదు'

నేపాలీ నేషనల్ కాంగ్రెసు నాయకుని స్పష్టీకరణ

ఖాట్మండూ ఏప్రిల్ 20 "నేపాల్ సైన్యాలకు భారతీయనిపుణులు శిక్షణ ఇస్తే అభ్యంతరం లేదుకాని, నేపాల్ భూభాగంలో భారతీయసేనలు ఉండేందుకు మేమెంతమాత్రమూ అంగీకరించం" అని నేపాలీ నేషనల్ కాంగ్రెసు నాయకుడు మృత్యుంజయ్ పాండే సాయంకాలం ఇక్కడ ఒక సభలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు

తరతరాలనుంచీ యోధులుగాఉన్న నేపాలీ ప్రజలు తమ పరిపాలనను రక్షించుకోగలరని ఆయన అన్నారు

"ప్రస్తుతప్రభుత్వం దేశంలో శాంతిభద్రతలను కాపాడలేక ప్రజాస్వామ్యాన్ని గురించి పెద్దపెద్దకబుర్లు చెపుతూ కాలం గడుపుతున్నది ఇండియా-నేపాల్‌లు శతాబ్దాలనుంచీ స్నేహితులు ఆ స్నేహం ఉండటం చాలా అవసరమే అయితే మా వ్యవహారాలలో విదేశీయోక్యం మటుకు పనికిరాదు దానిని నివారించేటప్పుడు అందులో నేపాల్ ప్రభుత్వం కోరితే తప్పుకున్నది ఎంతో, విదేశీయులు ఒత్తిడిచేసి విధించేది ఎంతో తెలుసుకోవాలి" అని ఆయన వివరించారు.

నేపాల్‌కు ఇండియా ఆర్థిక సహాయం

ఢిల్లీకి నేపాల్ మంత్రుల రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 నేపాల్ అభివృద్ధి పథకాలకు తోడ్పడడానికి ఇండియా ఇవ్వజూపిన 15 కోటిరూపాయల ఋణం విషయమై భారతప్రభుత్వంతో రాయబారాలు జరిపేనిమిత్తం నేపాలు ప్రభుత్వ ప్రతినిధి వర్గంవారు నేటి రాత్రి విమానంలో భాట్మండు నుండి ఇక్కడికి చేరుకున్నారు.

నేపాల్ ప్రతినిధివర్గంలో రక్షణ శాఖామంత్రి శ్రీ సూర్యప్రసాద్ ఉపాధ్యాయ, ఆర్థికమంత్రి మేజర్ జనరల్ సుబర్దమంషేర్ నేపాలుప్రభుత్వ ఉన్నతాధికారులు ఉన్నారు నేపాల్‌లోని భారత రాయబారి శ్రీ సి పి ఎన్ సింగు కూడా వారితో ఇక్కడికివచ్చారు

రహదారులు, విమాన శ్రేయాల నిర్మాణము, విద్యుచ్ఛక్తి పరిశ్రమలు అంటే దీర్ఘకాల ప్రణాళికల కార్యాచరణకు నేపాల్ ఈఋణం తీసుకుంటున్నది నేపాలు ప్రతినిధులు రేపు భారత ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూతో కలుసుకుని ఆవంతిరం భారతప్రభుత్వ ఆర్థిక శాఖాధికారులతో చర్చలు ప్రారంభిస్తారు.

ఎసెంబ్లీకి ఉపఎన్నిక

ఆలహాబాదునుంచి పోటీ లేకుండా శ్రీ టాండన్ ఎన్నిక?

అలహాబాదు, ఏప్రిల్ 21: కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ్‌దాస్ టాండన్ అలహాబాదుజిల్లా పెస్కు పార్లమెంటరీ నియోజకవర్గం నుండి పోటీలేకుండా పార్లమెంటు ప్రజాసభకు ఎన్నిక అవుతారు

ఈ స్థానం నుండి పార్లమెంటుకు జరిగే ఉప ఎన్నికలో పోటీ చేయడానికి శ్రీ టాండన్ కాంగ్రెసు మరొకరు మాత్రమే నామినేషన్ పత్రాలు వేశారు

ఆ రెండవ నామినేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసరు అయిన అలహాబాదుజిల్లా మాజిస్ట్రేట్ ఈరోజున తిరస్కరించారు మొదట ఈ స్థానంనుండి ఎన్నికైన శ్రీ శ్రీ ప్రకాశ్ మదరాసు గవర్నరుగా నియమింపబడిన కారణంచేత యీస్థానానికి ఖాళీ ఏర్పడినది

గోవాకు పోర్చుగల్ వలస మంత్రి ఆగమనం

భారతదేశంలో భూభాగాలపై ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకొనడానికి ప్రయత్నం

బొంబాయి, ఏప్రిల్ 20: గోవా చరిత్రలో మొట్టమొదటిసారిగా పోర్చుగీస్ వలస మంత్రి 28 వ తేదీన ఇక్కడకు వస్తున్నాడు గోవా పోర్చుగల్ మధ్య పడిలిపోతున్న సంబంధాలను దృఢపరిచే ఉద్దేశంతోనే శ్రీ యన ఇక్కడికి వస్తున్నాడని ఇక్కడి భావించబడుతున్నది

ఆసియాలో జాతీయోద్యమ విజృంభణకు పోర్చుగీస్ అధికారులు చాలా భయపడుతున్నారనీ, వాళ్లు బ్రిటన్ వలెస్వయంగా బిల్లిపోలేకుండానూ ఇండోచైనావాలో ఫ్రాన్స్, ఇండోనేషియాలో హాలెండ్‌ల దురవస్థను ఎదుర్కోవటానికి ఇష్టపడకుండానూ ఉన్నారనీ ఇక్కడి గోవన్ వర్గాలు తెలియచేస్తున్నారు.

తి వలస ప్రాంతాల్లో జాతీయవాదం, ప్రజాస్వామ్యవాదం అనేవి చేరకుండా తొలిపేయటానికి పోర్చుగీస్ అధికారులు నిర్విరామప్రయత్నాలు చేస్తున్నారు 1946 నుంచి గోవాను భారతదేశంతో కలిపివేయాలని ప్రారంభమయిన జాతీయోద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయటానికి ప్రయత్నిస్తున్నారు గూఢచారుల పోలీసుల అత్యాచారాలు, వాక్స్వాతంత్ర్యాల అపహరణ భారతి పత్రికల నిషేధం మొదలైన దర్యాప్తులను వారు జరుపుతున్నారు

అధికారులు ఎంత చెప్పారు చెప్పినప్పటికీ ఈపరిస్థితులను గురించి పత్రికలు లిస్తనుకు అందుతూనే ఉన్నవని తెలుస్తున్నది.

బొంబాయి పబ్లిక్ వర్క్స్ మంత్రి డా॥ జీవరాజ్ మెహతా, అలిండియా కాన్సర్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా॥ వి ఆర్ ఖనోల్కర్, పాట్నా మెడికల్ కాలేజ్ మాజీ ప్రొఫెసర్ డా॥ టి ఎన్ బెనర్జీ కలకత్తా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా॥ డి సి చక్రవర్తి ఇందులో సభ్యులు భారత ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ డా॥ కె కె రాజా దీనికి కార్యదర్శి

కేంద్ర ఆరోగ్య మంత్రి అమృత్‌కౌర్ నేడు దీనికి ప్రారంభోత్సవం చేస్తూ ఈ విధంగా హెచ్చరించారు

"దేశంలో వైద్య విద్యాస్థాయిని అభివృద్ధి చేయటం చాలా అవసరం ఈ అఖిలభారత వైద్యసంస్థ తమకిక్షణ కార్యక్రమంలో గ్రామీణ సమస్యలను దృష్టిలో పెట్టుకోవాలి గ్రామాల్లో ఆస్పత్రులు ఏర్పాటుచేసి ప్రతివిద్యార్థీ తన శిక్షణకాలంలో 6 నెలలూ పట్టాన్ని సంపాదించిన తరవాతి ఏడాదీ ఆ ఆస్పత్రుల్లో పనిచేసేటట్లుగా నియమం ఏర్పాటుచేసే విషయమై ఆలోచించాలి"

గౌ॥ ఎన్ రంగారెడ్డిగారు వైద్య సలహాసంఘ సభ్యత్వానికి రాజీనామా నివ్వారు.



ఆల్ మెటల్ పానెల్ బాటిల్ కూలర్
బాటిళ్ళ కూలర్ జాగ్రత్తలు తగినమేరలు
పూర్తిగ తోహవిర్మితమై పానెల్ గ్లాస్‌కో ఎనామెల్ పైటోతో పెయింటు చేయబడి, స్ప్రింగ్‌లైన్ పనిచ కలిగినది
పూర్తిగ కప్పబడిన ఎలక్ట్రిక్ బల్బ్ క్రిమి కవచము
పాత్రికేయుడ్ మూతలు అడుగు భాగము అల్యూమినియం అగుటచేత మూతలు తెమ్మతగలంటుండ పూర్తిగ పరిశుభ్రపడుచున్నవి
దృఢమైన కనెక్షనుగ్ యూనిట్లు పొడుపుగా పనిచేయుటకుగాను భారీ ఇన్సులేషను
అడిసన్ అండ్ కో., లిమిటెడ్.
మద్రాసు - బెంగుళూరు - కోయంబత్తూరు - వెల్లింగ్టన్

గంటల పంచాంగం

పండిత పంచర్ల పైత్రి శ్రీ త్రిస్కంధ 1952 సం॥ ఏప్రిల్ 22 మంగళవారం మ॥ త్రిస్కంధ ప 8-40ఉ భా సా 6 28 శే 6-13 క

శ్రీ చతుర్దశి ఏప్రిల్ 28 బుధవారం బు॥ చతుర్దశి ప 3 7 రేవ సా 5-42 వర్జ్యం ఉ 6-5 ల 7-39 క

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు మొదటిదినపత్రిక
ఉత్తరాంధ్ర తక్కిన మనలందరి కంటె
మొదటగా మనచేతికందినది కనుక
దరమధర్మపరమం కెండ్ (మహాభారతము)

పండిత పంచ॥ పైత్రి శ్రీ త్రిస్కంధ

మంగళ వారం

కేంద్ర వైద్య సంస్థ

భారతదేశం 'మానవశక్తి' అపారం అశక్తిని పద్వినియోగం చేసుకుంటే శీఘ్రకాలంలోనే పర్వతోముఖంగా అభివృద్ధి చెందగలదు దేశనాయకులు, విదేశప్రముఖులు ఈఅభిప్రాయాన్ని ఇప్పటికి ఎన్ని పర్యాయములు ప్రకటించారో చెప్పలేము పారిశ్రామికంగా వెనకబడి పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి వున్న భారతదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి అర్థ అంగబలం రెండూ అవసరమే వర్తమాన భారతదేశం అంగబలంతో అర్థబలాన్ని సంపాదించి, అంతరం వివిధరంగాలలో అభివృద్ధిని సాధించడానికి కృషి చేయవలసివున్నది దేశ మానవశక్తిని సద్వినియోగం చేసుకోవడానికి ముందు ఆశక్తిని సంరక్షించుకోవడం అవసరం.

మలేరియా, క్షయ, కాన్సర్ మొదలైన వినవ్యాధులకు ఏటా వేలాది ప్రజలు బలి అవుతున్నారు వ్యాధి నివారణకు, చికిత్సకు ప్రస్తుతం తిగినన్ని అవకాశాలు లేవు ఉన్నత వైద్యవిద్యాభ్యాసానికి, పరిశోధనలకు అసలు అవకాశాలు లేవనే చెప్పాలి ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలకు వెళ్ళగల ఆర్థిక స్తోమతుగల వారు బహుతక్కువ రోగలక్షణాలు, వ్యాధి గ్రస్తుల దేహప్రవృత్తి దేశ పరిస్థితిపై ఆధారపడి వుంటూవున్నందున విదేశాలలో జరిగే పరిశోధనల నుండి భారతీయ వైద్యులు ఎక్కువ ప్రయోజనాలను పొందలేకుండావున్నారు కలకత్తాలో ఉష్ణవ్యాధుల పరిశోధన సంస్థ ఒకటి వుంది అలాంటి ఉన్నత విద్యాసంస్థలు, పరిశోధనాలయాలు అన్నివ్యాధులకు సంబంధించి వుండటం చాలా అవసరం

కనుకనే భారత ప్రభుత్వం ఒక కేంద్ర వైద్యసంస్థ స్థాపనకు ఉపక్రమించింది అట్టిసంస్థ స్థాపనకు అవసరమైన సాధన సంపత్తిని, నిర్వహణ కవసరమైన పరికరములను విచారించే నిమిత్తం దేశంలోని వైద్యప్రముఖులతో ఒక కమిటీని నియమించింది ఆకమిటీ సమావేశాన్ని ప్రారంభిస్తూ కేంద్ర ప్రభుత్వి ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి రాజకుమారీ అమృతకౌర్ ఈ కమిటీ బాధ్యతలను వివరిస్తూ అఖిలభారత వైద్యసంస్థస్థాపన, నిర్వహణ గ్రామీణ దృక్పథం తో జరగాలన్నారు చికిత్సా సౌకర్యాల విస్తరణకు, వైద్య కేంద్రాల స్థాపనకు ఇప్పటికి ఎన్నో సూచనలు చేయబడినవి భారతదేశంలో ప్రజారోగ్యం, చికిత్సానుపాయాల విషయంలో భోర్ కమిటీచేసిన ప్రతిపాదనలు ఇప్పటి కింకా పూర్తిగా అమలు కాలేదు దేశీయ వైద్యం, హోమియోపతి వైద్యం గురించి కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీల నివేదికలు కూడా ఇప్పటికీ నివేదికల్లాగానే వున్నవి ఈ నివేదికలను క్రమంగా అమలు జరపవచ్చు అందుకు వైద్యశాఖపై పూర్తి అధ్వర్యం కేంద్ర ప్రభుత్వానికి లేకపోవడం ప్రతిబంధకంగాడు ఆ నివేదికలు అమలు జరిగేవరకూ ఇతర దర్యలను తీసుకోకుండా వుండటంకూడా సాధ్యం గాదు ఉన్నతవైద్య విద్యాభ్యాసానికి, పరిశోధనలకు అనువుగా ఒక కేంద్రసంస్థ అవసరం ఎంతైనా వుంది డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ గారు చెప్పినట్లు ఈసంస్థ స్థాపనతో భారతవైద్య చరిత్రలో ఒక నూతనశకం ప్రారంభమైంది ధనాభావంతో అనేక ప్రజాభ్యుదయ పథకాల అమలును ఆపుచేయవలసి వచ్చినప్పటికి కేంద్ర ప్రభుత్వం ఈ సంస్థావసకు ఉపక్రమించుట హర్షింపతగింది

జీవితంలో ఉపయోగపడే విద్యావిధానం

హిందూహైస్కూలు శతవార్షికోత్సవంలో గవర్నర్ శ్రీ ప్రకాశ ఉద్బోధ

ముదరాసు, ఏప్రిలు 21: పిల్లలకు చెప్పే పదవుత వారికి జీవితంలో పనికి వచ్చేదిగా వుండాలని ముదరాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ్ నిన్న పాయంత్రము ట్రిప్లికేనులో హిందూ హైస్కూలు శతవార్షికోత్సవములను ప్రారంభిస్తూ అన్నారు

ఉత్సవమునకు పూర్వవిద్యార్థులు అధ్యాపకులు ప్రముఖులు వచ్చారు విద్యాశాఖ డైరెక్టరు శ్రీ డి పద్మనాభ రెడ్డి, డాక్టరు పి సుబ్బరాయన్, శ్రీ టి టి కృష్ణమాచారి మొదలైన వారిలో వున్నారు

శతవార్షికోత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీ కె శ్రీనివాసమూర్తి గవర్నరుకు స్వాగతమిస్తూ ఉపన్యసించి ఈ వారంగా అందరూ విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు

గవర్నరు గారు మాట్లాడుతూ మాస్కూలుకు మారేస్లు నిండటమే గొప్ప విశేషము ఇందుకు తోడ్పడిన వారందరికి కృతజ్ఞత తెలుపవలసి వుంటుందన్నారు

తెలుగు సెక్షనును తమిళ సెక్షనుతో కలపవలసిందని 1858 లోనే విజ్ఞప్తి చేస్తూ తీర్మానించినందుకు సంతోషం వెల్లడించారు పూర్వం పంతుళ్లకు జీతం తక్కువైనా విద్యార్థులయందు శ్రద్ధ ఎక్కువవుండేది ఇప్పుడు విద్యార్థులు నిష్కారణంగా సమ్మెలకు దిగుతున్నారు ఈ మార్పులకు కారణం తెలుసుకోవలసి వుంటుంది విద్య జీవితంలో పనికి వచ్చేదిగా వుండాలి విద్యాసంస్థలు నిరుద్యోగమును తొలగించే విధానమును అవలంబించాలి ఇంట్లో జీవితమునకు స్కూల్లో జీవితానికి వ్యత్యాసము వుండకూడదు ఇండియా ప్రభుత్వం సెకండరీ విద్యావిధానం గూర్చి కమిటీ వేసింది ప్రభుత్వాలకు కమిటీలు వేసేందుకు డబ్బువుంటోందిగాని, పిఛార్సులు అమలు జరుగుటలేదు అంటే పరిశోధన కూడదని వా ఉద్దేశ్యంకాదు శిక్షణ ఇంటివద్ద నే ప్రారంభం కావాలి అప్పుడుగాని క్రమశిక్షణ అలవడదు సమ్మె పెలబస్ తయారు చేయుమంటే కిరీరశాస్త్రము, మానసికశాస్త్రము, న్యాయశాస్త్రము నిర్బంధ పాఠ్యవిషయాలుగా చేస్తామ విద్యార్థులు చదువు ప్రారంభించే ముందు జీవితములో ఏమార్గమును అనుసరించేదీ తీర్మానించుకోవాలి అప్పుడే సంతృప్తి ఏర్పడుతుందని గవర్నరు గారన్నారు

శ్రీ ఎస్ పి శాబగోపాలాచారి గారు విద్యార్థులకు ఉపన్యసించారు ఈసందర్భమున పలువురు పెద్దలు సందేశాలు పంపారు శ్రీ యం ఏ వెంకట్రమణాయనుడు గారి వందనము లర్పించారు

శ్రీమతి యం ఎస్ సుబ్బులక్ష్మి గారి పాటకచ్చేరి ఉపాధ్యాయులచే నాటకప్రదర్శనం జరిగింది

సాంస్కృతిక సంఘం

ముద్రాసు, ఏప్రిల్ 21: ముద్రాసు సాంఘిక సాంస్కృతిక సంఘం త్యాగరాయ నగర కళ్యాణమండపంలో శ్రీ వి గోపాలం, వారి పత్నిమణి శ్రీమతి రేణుకాదేవిగారు కవి జాతీయగీతాలు, భావగీతాలు ఆలాపన చేశారు శ్రీ పి వి శ్రీనివాసాచారిగారు వీణగానాలు పాడారు కె వి ఎస్ రావుగారు అభినందనాలు తెలిపారు.

సేలంకు కావేరీనది నీటిసప్లయి స్కీము

రాజాజీ ప్రారంభోత్సవం

సేలం, ఏప్రిలు 20 ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారిగారు నేటి రాత్రి కావేరీనీటిని సేలమ్‌కు పరుగారా చేసే స్కీముకు ప్రారంభోత్సవం జరిపారు కావేరీ తిల్లిని సేలమ్‌కు ఆహ్వానించే తమిళ గీతమును, తమిళ ఆస్థాన కవి శ్రీ రామలింగం పిళ్ళ రచించిన దానిని స్త్రీలు శ్రావ్యంగా పాడుతూ వుండగా రాజాజీ సుమంగలులకు కావేరి పరిశోధకాన్ని పంచిపెట్టారు

ఈ స్కీమును ప్రారంభిస్తూ శ్రీ ఆచారిగారు ఇలా అన్నారు:-

"భగీరథుడు గంగను భూలోకానికి తీసుకొనివచ్చినట్లు కావేరి నీటిని సేలమ్‌కు తీసుకొనివచ్చిన మున్సిపల్ ఛైయిర్మెను, ఇంజనీర్లు అభినందనీయులు సేలమ్ పట్టణ ప్రజలు తాగడానికి, సేలమ్‌కు నీరు తీసుకొని రావాలని కోరడానికి 1938 సం॥ ఆగస్టు 18 తేదీన సేలమ్‌లో ఒక సభ జరిగింది ఆసభ జరపడానికి కారణభూతులైన వారలలో నేనుకూడా ఒకడను నేను మునిసిపల్ కౌన్సిలరుగా వున్నాను ఛేయిర్మెనుగా కూడా వున్నాను కాని యిప్పుడు ఆపదవులను అధిష్ఠించగోరను ముఖ్యమంత్రిగా వుండడంకూడా బాగు అంతే యిప్పుడు గా లేదు మంత్రి మండలి పలవల పనులు సాధించడానికి వీలు, మంత్రిపరిషాలకు పెరవగలదు. సమ్మెలవనులు చేయుగలదు కనులు చేసిన పన్నులలో కొంతభాగం పారిపంచకుండా ఖర్చు పెట్టగలదు (నవ్వు) దొంగతనానికు పరం ఖర్చుపెట్టి తిక్కవసగాన్ని అతని కావలుకు పెచ్చించాలను ఇతరులను విశ్వసించడం మనం చేస్తుతోవాలి నిజమైన మంత్రి ఇతరులకు నీతి, ధర్మము బోధించడంతో తృప్తిపడి వుండరాదు ధర్మాన్ని తాను స్వయంగా అనుసరించాలి ఇతరులకు బచ్చుచెప్ప వారిని ధర్మమార్గమునకు తిప్పాలి బాధ్యతతో కూడిన వాపనిని నిర్వర్తించడానికి శాసనుకుడు నాకు ఇంద్రజాల విద్య తెలియదు ప్రజలు సుహృద్భావంతో తోడ్పడితప్పుడే నేను నా కర్తవ్యమును నిర్వర్తించగలను ప్రజల సహకారం లేనియెడల నానీతిశ్రాదు తిన్న ఎత్తనుసరివా కరవ పడ్డవని ధ్యాయపడుతూ వుండే పాయులవడి క్షితి అవుతుంది"

విజయరాఘవాచారి చిత్రపటా విష్కరణము

ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు నేటి మధ్యాహ్నము సర్ టి విజయరాఘవాచారి స్మారక కాండాగారంలో సర్ టి విజయరాఘవాచారియారు చిత్రపటమును ఆవిష్కరించారు. విజయరాఘవాచారి గుణగణములను, దేశసేవా నిరతిని ముఖ్యమంత్రి ప్రస్తుతించి విజయరాఘవాచారి మూలమున సేలమ్‌కు ఖ్యాతి వచ్చిందన్నారు ఆ కాలములో భారత మహా వాయకులలో ఒక్కరయిన విజయరాఘవాచారితో తమకుగల పరిచయమును ముఖ్యమంత్రి వివరించి ఆయనపేర కొలకోల్పిక గ్రంథభాండాగారము అభివృద్ధి పొందుగాక అని జాంఛించారు.

భూములు తీసుకున్న రాజకీయ బాధితులు

వాటిని వదులుకుంటే కాంగ్రెసు ప్రతిష్ఠ పెరుగుతుందని రాజాజీ

సేలం, ఏప్రిలు 20 వ్యవసాయోద్యమంలో చేసిన త్యాగాలకు ప్రతిఫలంగా భూములను స్వీకరించిన రాజకీయబాధితులు తమంతట తాము వాటిని వదులు కుంటే కాంగ్రెసు పాడుల ప్రతిష్ఠ పెరుగుతుందని ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు స్థానిక కాంగ్రెసువాదులతో గోష్ఠి జరుపుతూ సూచించినట్లు తెలుస్తున్నది

"భూములులేని పేదవాళ్లు పాసుచేసుకుంటున్న భూములను లాక్కుని కాంగ్రెసువాదులకు ఇవ్వటం జరిగిన దనే ఫిర్యాదు అంతటా వినపడుతున్నది అటువంటి ఫిర్యాదులు నిజమేఅయిన సందర్భాల్లో కాంగ్రెసువాదులు తమంతతామే వాటిని వదులు కోటం మంచిది రాజకీయబాధితులు తమకివ్వబడిన భూములను తామే పాసుచేసుకుంటే సరేసరి లేకపోతే వారా భూములిన్ని స్వయంగా పాసుచేసి పేదవారికి ఇచ్చేనిమిత్తం ప్రభుత్వానికి స్వాధీనంచేయటం యుక్తంగా ఉంటుంది" అని ఆయన వివరించినట్లు తెలుస్తున్నది

రాజకీయ బాధితులకు భూములు ఇవ్వటాన్ని నిలిపివేస్తూ ప్రభుత్వం చేసిన కొత్త ఉత్తరువును విడిచిపెట్టమనీ, ఇకముందు అట్లా ఇవ్వకుండా నిలిపివేయటం మాత్రమే జరిగిందని రాజాజీ తెలియజేశారు

పరిక్రమల మంత్రికి విందు

ముద్రాసు, ఏప్రిల్ 21: దక్షిణ కేరళా బ్రాహ్మణ సంఘం వారు పరిక్రమలమంత్రి డాక్టర్ యు కృష్ణరావు గారికి ఎలియట్సు కొడైకెనాల్ యాండ్సు హోటలులో నిన్న సాయంత్రం ఆల్పాహారవిందు చేశారు కె వై అడిగ, ఎ ఎంథటీ గారలు మంత్రిగారి గుణగణాలను ప్రశంసించారు మంత్రిగారు ఉచితరీతిన ప్రత్యుత్తరించారు

భారత నౌకాదళాభివృద్ధి

సర్వసేనాని వైస్ అడ్మిరల్ పిజీ వివరణ

ముదరాసు, ఏప్రిల్ 21: భారత నౌకాదళాన్ని వైమానికశాఖ కోస్తా రక్షణయేర్పాట్లు, నావికుల తర్ఫీదు పాఠశాలలు మొదలగు అంగములతో ఆధునిక పద్ధతులలో వృద్ధిచేయడమే ఉద్దేశ్యమని భారత నౌకాదళ సర్వసేనాని వైస్ అడ్మిరల్ పిజీ నేడు ఉదయం స్థానికనౌకాశాఖ కార్యాలయంలో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ తెలియజేశారు ప్రస్తుతం భారతనౌకాదళంలో ఒక క్రూయిజరు, ఒక డిస్ట్రాయర్ ఫ్లోటిల్లా ఒక ఫ్రిగేట్ ఫ్లోటిల్లా, ఒక గనులు తుడిచే ఫ్లోటిల్లా మాత్రమే ఉన్నవని అన్నారు డబ్బువిషయంగా వ్యయపరిచే అవకాశం లేనందువల్లను, కొత్త నావలు కొనడం కష్టంగానున్నందువల్లను ప్రభుత్వం తలచినంతే ఎక్కువ నావలు కొనడం సాధ్యంకాకున్నదని కూడా వారు తెలిపారు నావికులకు వైమానికశిక్షణ మొదలగటకు గాను కొచ్చినులో కొత్తపోలు సంవత్సరము నౌకా విమానదళము స్థాపించేయత్నమున్నది నావలకు తేలికగా రక్షణ ఇవ్వవలసినది, విమానవిశిష్టుల తర్ఫీదు మొదలగు విషయాలలో నావికులకు తర్ఫీదు యివ్వడమునుగూడ విమాన వాహకనావ భారతీయ నౌకాదళమునకు అవసరమైన అంగమైనను దానిని సమకూర్చుటానికి కావలసినడబ్బు చేతిలో ఉండినప్పటికి అదానిని నిర్వహించగల సమర్థులైన టెక్నికల్ అధికారులు యితరదానికులు తయారు కావటానికి కనీసం 10 ఏండ్లుపట్టవచ్చునని బాగు చెప్పారు అందుచేత విమానవాహక నావను భారతదేశం పొందటానికి కొన్నియేండు పట్టుతుందని అన్నారు విమానవాహక నావకు కావలసిన శిక్షణయే కొచ్చిన్‌లో రాబోయే సంవత్సరం నావికులకు యివ్వటానికి తలపెట్టబడియున్నదని చెప్పారు భారత నౌకాదళము అభివృద్ధి కావాలంటే ముఖ్యంగా పర్తక నావలసంఖ్య వృద్ధి కావాలనిన్నీ యుద్ధసమయం లోను, శాంతిసమయంలోను సైనికులు, వస్తు సామగ్రుల రవాణాలకు అవి అత్యవసరమె యుంటవని వైస్ అడ్మిరల్ గారు అన్నారు విశాఖపట్నానికి కేంద్రం యిచ్చు ప్రభుత్వం అధీనంలోకి వచ్చియున్నందున ప్రస్తుతమున పర్తక నావలు తెచ్చుటకు పోనుపోను యుద్ధ నావలు కూడా యిచ్చోట తయారు చేయటానికి అవకాశం ఉండగలదని వారు చెప్పారు

కొచ్చిన్ వంటి నౌకాశ్రయ కేంద్రాలలో ఆధునిక టెక్నికల్ శిక్షణము భారత నావికులకు యివ్వబడుతుంది నావికులుగా శిక్షణము పొందటానికి ముందుకు వస్తున్న బాలురు పనుర్లులుగా నుంటున్నారని పరిణామ తర్ఫీదుయిస్తే వారు విదేశీయ నావికులకు పరిసమానులు కాగలరని కూడా వారు చెప్పారు పొంటైడాసులు అభివృద్ధి చేసే తిలంపు కలదని అన్నారు

భారతీయ నావికులకు యితర దేశాల యుద్ధ నావల విద్యాసముల అనుభవం కలుగజేయుటకు అవుడిపుడు భారత నౌకాదళము యితర దేశాల నౌకలతో కలిసి విద్యాసములలో పాల్గొనడం కలదు ఆ విధంగా రాబోయే మూడు లో భారత నౌకాదళము యుద్ధరణ సమ్రదంలో కాయల్ నేవీతో విద్యాసములందు పాల్గొనునవియు జలాంతర్గాముల అనుభవం అవుడుమన నావికులకు చేకూరగలదని వైస్ అడ్మిరల్ పిజీ గారు చెప్పారు

వైస్ అడ్మిరల్ రాక

భారత నౌకాదళ సర్వసేనాని వైస్ అడ్మిరల్ పి జీ యం పిజీ గారు నిన్న పాయంత్రం కొయంబత్తూరు నుండి విమానంలో మదరాసు వచ్చేశారు వీరు దక్షిణ దేశంలోగల నౌకాస్థావరాలను తనిఖీ చేయవచ్చి యున్నారు పిజీ గారు కూడా వారితో వచ్చారు

లెఫ్ కమిస్ పి యస్ నాయకు, గ్రూపు కేప్టన్ మెహరా, లెఫ్ కమాండర్ కేప్టన్ ఆర్ జి థనవర్ మిలిటరీ సెక్రటరీ, మొదలగు వారు వారికి స్వాగతమిచ్చారు

నౌకా సర్వసేనాని కొంబరం వైమానికుల గార్డుఆఫ్ ఆనరు తనిఖీ చేసి గవర్నరు రాజభవనానికి వెళ్లారు వైస్ అడ్మిరల్ గారు రేపు ఉదయం ఢిల్లీకి వెళ్లారు

ఎన్నికల్లో యూ పి. కాంగ్రెసు సంస్థల విపరీత వర్తన

విచారణకు కేంద్రసంఘ నిశ్చయం

లక్నో, ఏప్రిల్ 19: గడచిన ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్‌లోని 9 జిల్లా కాంగ్రెసు సంఘాలూ, మూడు నగర కాంగ్రెసు సంఘాలూ తమ కర్తవ్యాలను నిర్వహించలేదని నేడు కాష్ట్రీ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ప్రకటించబడినది వారు కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేయటమూ, కాంగ్రెసు అభ్యర్థుల ప్రచారాన్ని ఉపేక్షించటమూ జరిగింది ఈ చర్యలను విచారించి తగిన కర్తవ్య తీసుకొనటానికి కార్యవర్గం నిశ్చయించింది.

భావే భూదాన యజ్ఞం

ఆర్ కె పాటిల్ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 "భూదాన యజ్ఞం పశ్చిమబంగలోనే ప్రారంభింపబడినది అయినప్పటికీ భూముల పునర్విభజన సమన్యాయంతితిసి భూసంపత్తిని పంచవలసిన అవశ్యకత ఉన్నది" అని ప్రభుత్వ ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఆర్ కె పాటిల్ నేడిక్కడ సూచించారు

ఇటవల సేవాపురిలో జరిగిన పశ్చోదయ సమావేశంలో జేసిన ప్రసంగాన్ని వివరిస్తూ శ్రీ పాటిల్ యింకా ఇలా ప్రకటించారు — "భూమి సమస్య పరిష్కరించడానికి ఆచార్య వినోబాభావే సూచించినమార్గం అనుసరిస్తే రైతులకులభించేభూమి వారిజీవనాధారానికి కూడా సరిపోదు అయిదు ఎకరాల మెట్టభూమి, ఒక యెకరం పల్లం ఒక్కొక్క కుటుంబానికి ఉండాలని ఆయన అన్నారు కాని ఒక జత ఎద్దులుదున్నడానికికూడా యిది సరిపోదు అందువల్ల యీ రకమయిన పంపకం ఆర్థికంగా లాభకారకమైనది కాదు పైగా రైతులు కొంతకాలమైనా దానిని సాగుచేస్తూ ఉండడం గాని, అభూమి అభివృద్ధికి తగినంతి సొమ్ము పెట్టుబడి పెట్టడం కాని పాధ్యం కాదు తత్ఫలితంగా భూమి అభివృద్ధి లేకుండా ఉండెడము చాల తక్కువ పంటపండెడిదిమాత్రమే తిటలేస్తుంది ఋణాలరూపంగాను, విత్తనాలరూపంగాను రైతులకు సహాయం చేసే పంథలు చిన్న భూస్వాములు అస్తులు క్రమంగా పూర్వంవలెనే భూస్వాములు కూ భ్రష్టంగతం కావలవు

"మరొకటి భూదానయజ్ఞ ఉద్యమాన్ననుసరించి గ్రామాలలో వివారందరూ వ్యవసాయంలో నిమగ్నులై కృషిచేస్తే తప్ప గ్రామాలు ఆహారం విషయంలో స్వయంసమృద్ధం కాలేని పరిస్థితిలోకి ఏర్పడుతుంది అందువల్ల గ్రామాల అభివృద్ధికి అవసరమైన ఇతరవసతులు (గ్రామీణులకు కల్పించడం దుస్తరమౌతుంది. వ్యవసాయంపై ఆధారపడిన వారి సంఖ్య క్రమంగా తగించే పద తిపై భూముల పునర్విభజన కొనసాగిస్తే మరుండు ముందు గ్రామాలు అభివృద్ధి చెందగలవు ఎకరిమట్టుకు వారు తమ అవసరానికి చాలినంత ఆహారం మాత్రం ఉత్పత్తిచేసేరకమైన సాంఘిక వ్యవస్థకాక, వ్యవసాయంపై ఆధారపడినవారి సంఖ్య తగ్గినూ, యెక్కువ మంది ప్రజలు గృహపరిశ్రమలలోను, చిన్న పరిశ్రమలలోను కృషిచేయడానికి అవకాశం కల్పించేరకమైన పాలాక వ్యవస్థను గ్రామాలలో నిర్మించవలసి ఉన్నది

ముదరాసు, ఏప్రిల్ 21: విజయవాడ లోని డయిమండ్ కెమికలీ మాన్యుఫాక్చరింగ్ వర్క్స్ యాజమాన్యులకు కార్మికులకు మధ్య కొన్ని విషయాలపైవచ్చిన తగాదా గురించి విజయవాడ పారిశ్రామిక ట్రిబ్యునల్ యీ కింది విధానమును తీర్పు చెప్పింది:

వస్తువుల తయారీ అత్యవసరంగా కావలసినవుడల్లా, ప్రతిరోజుల పంపు మొదటి షిఫ్టులో పనిచేసినవారు ఒక ప్రతినిధి కార్మికులతరఫున ఒక ప్రతినిధి, భూపరీక్షన్ స్పెక్టరు పేర్కొన్న వ్యక్తి ఒకరు మొత్తంముగురు యీ పంథానికి సభ్యులుగా ఉంటారు

అదేవిధంగా పనివారలకు నియమించే ప్పుడు ఇదివరలో పనిలోంచి తగ్గించిన కార్మికులకు వారి ఉద్యోగపాయి (సీనియారిటీ) బట్టి మొగ్గుచూపాలి

ఈజిప్టు సమస్యపై ఈడెన్‌తో సూడాన్ గవర్నర్ జనరల్ చర్చ

ఈజిప్షన్ రాయబారి విజ్ఞప్తికి బ్రిటిష్ విదేశాంగమంత్రి నిరాకరణ

లండన్, ఏప్రిల్ 20: ఈజిప్టులోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవెన్సన్ సూడాన్ గవర్నరు సర్ రాబర్ట్ హాత్ ఈవేళ రాత్రి లండన్‌కు చేరుకోగానే, బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్‌ను సందర్శించారు ఆంగ్లో ఈజిప్షన్ రాయబారాలకు ప్రధాన ప్రతిబంధకంగావున్న సూడాన్ సమస్య పరిష్కారం చర్చించడానికి ఈ ఇద్దరునీ ఈడెన్ లండన్‌కు పిలిపించాడు

సర్ రాబర్ట్ విమానశాలయందు తిగగానే పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ఆంగ్లో ఈజిప్షన్ రాయబారాలు ఫలప్రదం కావలసినే తాను గట్టిగా నమ్ముతున్నట్టు చెప్పాడు అయితే సూడాన్ ప్రతినిధిగా మాత్రమే తాను ఈ మాట అంటున్నానని అభిప్రాయపడినవారి మనోభావాలు యెలా వున్నదీ తనకు తెలియదనీ, అయన అన్నాడు

సర్ రాల్ఫ్ సర్ రాబర్టులు నేడు రాత్రి ఈడెన్‌తోకలిసి విందారగించారు వారిద్దరూ మళ్ళీ రేపు విదేశాంగ శాఖకు చెందిన ఉన్నతోద్యోగులతో సంప్రదింపులు జరపుతారు బ్రిటన్‌కు ఈజిప్టుపై విరాదాస్పదమైన అంశాలు ముఖ్యంగా రెండు అవిఇవి సూడాన్ కాల్వ ప్రాంతాన్ని రక్షించడానికి ఎట్టి ఏర్పాట్లు చేయాలి? సూడాన్‌ను ఈజిప్టు అప్పగించటమా కూడటమా అనేవి ఈ రెండు సమస్యలలోను మొదటిదాని కంటే రెండవది ఎక్కువ జటిలంగా పర్యవసించింది ఇప్పుడు అపరిష్కృతంగా నిలిచిపోయిన ముఖ్య సమస్య ఈ సూడాన్ సమస్యేనని తెలుస్తున్నది

ఈజిప్షన్ రాయబారి అమీన్ పాషా బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్‌ను శాంతిపరచి రెండుపర్యాయాలు కలుసుకున్నాడు సూడాన్ కొత్తరాజ్యాంగాన్ని ప్రస్తుతానికి వాయిదా వేయవలసిందని, ఆయన కోరాడనీ, కాని ఈడెన్ అందుకు అంగీకరించక లేదనీ తెలుస్తున్నది. సర్ రాల్ఫ్ స్టీవన్సన్, సర్ రాబర్టు బళాలతో ఈడెన్ తమ వ్యవహారాన్నంతా పునస్సమీక్ష చేసి తర్వాత అమీన్ పాషా ఈడెన్‌కు మళ్లీ ఒకసారి కలుసుకొని ఆయన అంతిమ నిర్ణయం ఏమిటో తెలుసుకుంటాడు అనినీతిపరులైనటువంటి నీ లంచగొండు లైనటువంటినీ ప్రభుత్వోద్యోగులను తొలగించి పరిపాలనావ్యవస్థను దక్కదిదేందుకు వీలుగా ఫారూక్ రాజు నేటిరాత్రి ప్రభుత్వానికి విశేషమైనఅధికారాల నేకండలులుపరచాడు ఈ కార్యక్రమాలాన్ని నిర్వహించే నిమిత్తం ప్రత్యేకమైన కమిటీలు నియమించబడతాయి పైగా పోలీసులు లంచాలలో కాలాలలో కాలాలలో ఇళ్లలోకి ఎక్కడికి పడితే అక్కడికి వెళ్లి ఎవర్నీ అయినా పరీక్షించడానికి, అరెస్టు తియ్యడానికి ఈకమిటీలకు అధికారం ఇవ్వబడుతుంది.

సెలరోజులుగా స్వగృహంలో నిర్బంధించబడివున్న మాజీ మాంత్రిక శాఖామంత్రి అబ్దుల్ ఘనీ హుస్సేన్ పాషాను ప్రభుత్వం ఇవాళ విడిచిపెట్టింది మాజీ హోంశాఖామంత్రి సిరాజ్ ఎల్ దీన్ పాషామాత్రం ఇంకా విడుదల చేయబడలేదు

హుస్సేనుపాషా స్వగృహంనుంచి ఈ పాయంత్రమే కైరోకు తిరిగివస్తాడని తెలుస్తున్నది సర్ జార్జి ఎరిస్కిన్ ఫ్రాన్సే మధ్యప్రాచ్య సర్వసేనానిగా లెఫ్టినెంట్ జనరలు వెస్టింగు నియమించబడ్డారనీ, ఎరిస్కిన్ ఉత్తరప్రాంత సేనా నాయకత్వం వహించడానికి వచ్చే గురువారంనాడు సూయజ్ నుంచి బయలుదేరి బెర్లాడనీ, ఈవేళ అధికారికత్యా ప్రకటించబడింది ఎరిస్కిన్ అసలు ఈ సంవత్సరారంభంలో నే యిక్కడికు వచ్చి పల్లిపోవలసింది, కాని సూయెజ్ ప్రాంతంలో కల్లోలాలు ప్రజ్వరిల్లినందువల్ల ఆయనను మధ్యలో జదిలీ చేయడానికి వీలు లేకపోయింది

ఉమ్మాపార్టీ హెచ్చరిక

ఖార్టూమ్, ఏప్రిలు 21 తమ్ అంగీకారం లేకుండా ప్రభుత్వం సూడాన్ ప్రతిపత్తిని మార్చివేస్తుంటే, ఉమ్మా పార్టీ తనకవధిను బహిష్కరించి సహాయనిరాకరణం చేస్తుందని హెచ్చరిక చేస్తూ, ఉమ్మాపార్టీ ఈవేళ ఒక తీర్మానం చేసింది ఈజిప్టుతో సూడానును కలపకూడదని ఉమ్మా పార్టీ వాదం

పరీక్షాపత్రాల బట్టబయలు

హైదరాబాదులో 6 మంది అరెస్టు

హైదరాబాదు, ఏప్రిల్ 20: ఇటీవలి హెచ్ యస్ సి పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాల బట్టబయలులో సంబంధమున్నదనుకొన్న 6 మందిని (ఉపాధ్యాయులు విద్యార్థులు సహా) సంస్థానపోలీసులు అరెస్టు చేసినట్లు ఇవాళ ఇక్కడి అధికార రీత్యా, తెలియవచ్చింది

ముబారక్ అలీ నిర్బంధం

బొంబాయి, ఏప్రిల్ 21 జామీను మీద విడుదల అయిన పమయంలో తప్పించుకుని పారిపోయి, బ్రిటిష్ అధికారులచేత లండనులో పట్టుకుని అప్పగించబడ్డ హైదరాబాదు వ్యాపారస్తుడు ముబారక్ అలీ నేడు బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రీటు ఎదుట హాజరుపరచ బడ్డాడు మే జస్ట్రీటు ఆయన్ను ఏప్రిల్, 30 వరకూ రిమాండులో ఉంచుతూ ఉత్తరువు చేశాడు

12 లక్షల రూపాయలను దొంగ వంతికాలతో దగాచేసిన నేరం ఇతడి మీద ఆరోపించబడ్డది

తిరుమలరావుగారి రాయలసీమ పర్యటన విరమణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 21: ఇండియా ప్రభుత్వ డిప్యూటి ఆహారమంత్రి శ్రీ ఎం తిరుమలరావుగారు తాను రాయలసీమ తుంపరాంతాలలో చేయదలచిన పర్యటనమును మానుకొన్నారు

యస్. కె పి డి ధర్మములు

పై ధర్మముల యాజమాన్యమున 23 28 తేదీలలో కా కి నుండి 7 గంటల వరకు కొత్తాలు బజారులో శ్రీ రాణి శేషాద్రిశాస్త్రిగారు కన్నికొపురాణం చూర్చి ప్రసంగిస్తారు

రాయలసీమకు అమెరికన్ సంస్థ ఆహార దానం

న్యూఢిల్లీ ఏప్రిల్ 20 బరువేల పొండ్ల సుద్ధికరమైన ఆహారాన్ని యిస్తామని అమెరికా యందలి 'లక్షలాది ప్రజలకు భోజన పదుపాయాల సంస్థ' యూనైటెడ్ మహిళా ఆహార సంఘానికి హామీయిచ్చింది ఈ ఆహారాన్ని రాయలసీమలో ఉపయోగించుటకు గురి అయిన ప్రాంతాల్లో పనిచేయుచున్నదానికి కూడా యిది పరిపోదు అందువల్ల యీ రకమయిన పంపకం ఆర్థికంగా లాభకారకమైనది కాదు పైగా రైతులు కొంతకాలమైనా దానిని సాగుచేస్తూ ఉండడం గాని, అభూమి అభివృద్ధికి తగినంతి సొమ్ము పెట్టుబడి పెట్టడం కాని పాధ్యం కాదు తత్ఫలితంగా భూమి అభివృద్ధి లే

పైకప్పు కడ్డీలు

పర్మిట్లు లేకుండా పైకప్పు కడ్డీలు 5/8", 1/2", 3/8" 1/4" అయా మీటరు పైజాలలో సప్లయి చేయబడును వాడుక దార్లు వ్రాయండి మూడీస్, కాకినాడ, ముద్రాసు

మనోహరమైన చల్లదనం హాయికలిగించును

బెంగాల్ కెమికల్ వారి

గోల్డెన్ అమ్లా

తల నూనె

దాని వాణ్యత సువాసన పాటలేనివి పుష్కలముగా శిరోజములను పెంచు టకు ప్రశస్తమైనది.

పేటి నుండి వాడటం మొదలు పెట్టండి పెద్దపాలు పుచ్చి లోసు దొరకును

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్పూర్

వీ అంట్లు:

ఎం. కేశాయ్‌గాండర్ & కంపెనీ, 41 అందమునీది మద్రాసు



ఏమండోయ్! చూచారా ఈ నవర్సులు?

THE NATIONS CHOICE

సావరిన్ స్వీట్స్

కోహినూరు కన్ఫెక్షనరీ ప్రొడక్ట్స్ కంపెనీ లిమిటెడ్

జెనిత్ బ్లేడ్లు

కాలిక్ పేస్టు డివో-యూ నేజర్ శ్రీనివ అంధ్రదేశమున ప్రతి జిల్లా కేంద్రాలలో చోటు ఇందువను పట్టణములకు దిగిన్నిట్టు ట్రావెలింగ్ పేటర్లు కావలెను వ్యాపారాభివృద్ధికలుగుటకు ముంచిలేకము, ఆసైన అలవెన్సులు అయా జిల్లాల వాస్తవ్యులకు ప్రాధాన్యత మిగ్గ బడును రు 500/లు డిపాజిటు కట్టగల వారు మాత్రమే స్వయముగ తమ స్వంత బస్సులమీద దిగువ సంతికము గలవారిని ఆశ్రయించ లేరు 27-4 52 తేదివరకు అ లోపున వారి కలుసుకొనవలెను

వి. జగన్నాథరావు,

మానేజరు,

జీఫ్ కెనిత్ బ్లేడ్సు డిపో,

21/108, ప్రకాశం రోడ్డు,

కనకమహలుపేట, విజయవాడ

ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా రాజ ముండ్రి తాలూకా దుప్పులపూడి గ్రామములో పేంచేసి యున్న శ్రీ పి ఇంద్రేశ్వర స్వామివారి కొబూరు కాకినాడ కాలేజీ పక్కన గ్రామములో వున్న యీ గ్రామ పట్టంలో స నెం 85లు యం 5-85 సర్వేలు 1862, 1868, 1864 ఫసలీల ప్రాదేశికి పూజ చేసుకొనుటకు 27-4-52 తేది ఆదివారమున పగలు 8 గంటలకు పవర గ్రామములో పదరు భూమిపట్ట యీదినుక పంతికము చెసిన వారిచలన పబ్లిసుగా వేలము చేయబడును పాట షరతులు, పాట కాలమందు తెలియజేయబడుచుగను

పి. జా శ్రీరామధ్వజమూర్తి,

12-4 52. కారిదిటరీ ధర్మకర్త

క్రీడా రంగం

జట్రోల్ కప్ ఫుట్‌బాల్

ముద్రాసు, ఏప్రిల్ 21 గతసాయంకాలంఎస్ ఐ ఎ లో జరిగిన ఫైనల్ ఆటలో వింగోస్పోర్ట్సు క్లబ్బు కాంబరం బి ఎ ఎస్ ను ఓడించి, జట్రోల్ కప్ గెలిచారు వింగోజట్టు 3 గోల్సు, కాంబరంజట్టు ఒక గోలు చేశారు

ఆట ముగిసిన తరువాత గ్రూపు కెప్టన్ మహారాజపతి శ్రీమతి మహారాజపురుషులు పంచిపెట్టారు

ఆర్యన్ జింఖానా ఓటమి

సింగపూరు, ఏప్రిల్ 10 నేడిక్కడ జరిగిన ఫుట్‌బాల్ ఆటలో సింగపూరు సివిలియన్సు చేతిలో ఆర్యన్ జింఖానా జట్టు ఓడిపోయారు (2-1) వారాపు 14 వేలమంది ప్రజలు ఆటచూచారు

ఇండియా బాక్సింగు జట్టు

కలకత్తా, ఏప్రిల్ 20: హాల్సీంకీ ఒలింపిక్ బాక్సింగు పోటీలలో ఇండియా ప్రతినిధులుకూడా పాలొంటారని తెలుస్తున్నది ఈ సందర్భంలో బాక్సింగుజట్టు పంపే అధికారం అఖిల భారత బాక్సింగు సమాఖ్యకు ఉన్నదని భారత ఒలంపిక్ సంఘం సూచించినది

బొంబాయి రాష్ట్ర హాకీ టూర్నమెంటు

బొంబాయి, ఏప్రిల్ 20 బొంబాయి రాష్ట్ర హాకీ టూర్నమెంటులో నేడిక్కడ జరిగిన ఆటలో సింధ్ రైల్వే జట్టు (4 1) పెయింట్ జేబర్స్ కళాశాలను ఓడించారు

ఒలంపిక్ సదకపోటీలు

